
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి
సోమవారం
24 ఫిబ్రవరి 2025
పేజీలు : 8



## ప్రజల ఆదరాభిమానాలు పొందే విధంగా
# మెరుగైన వైద్య సేవలు అందించాలి
### ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



కల్లూరు ఫిబ్రవరి 23(జనం సాక్షి) వ్యాపార దృక్పధకంతో కాకుండా సేవా భావంతో ప్రజల ఆదరాభిమానాలు పొందే విధంగా ప్రైవేట్ హాస్పిటల్కు వచ్చే రోగుల కు అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించి సమాజంలో మంచి గుర్తింపు పొంది వైద్యరంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చైతన్య ఆసుపత్రి నిర్వాహకులకు సూచించారు. కల్లూరు పట్టణ మెయిన్ సెంటర్లో పోట్రు లక్ష్మయ్య కాంప్లెక్స్ లో డాక్టర్ బీరవెల్లి కృష్ణ చైతన్య ఎండి జనరల్ మెడిసిన్, ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చైతన్య హాస్పటల్ ను డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నేరజాదేవితో పాటు, హాస్పటల్ నిర్వాహకులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కల్లూరు పట్టణంలో ఎండి జనరల్ మెడిసిన్ గా చైతన్య హాస్పటల్ ఏర్పాటు చేయటం అభినందనీయమని నిర్వాహకులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై అభినందించారు.ఈ సందర్భంగా ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ బీరవెల్లి కృష్ణ చైతన్య, కుటుంబ సభ్యులు కృష్ణ నరసింహారావు కరుణకుమారి దంపతుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి, ఎమ్మెల్యే జారి ఆదినారాయణ దంపతులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. చైతన్య హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఖమ్మం సంకల్ప హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ వేము గంగరాజు పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పుర ప్రముఖులు డాక్టర్ పైడిపల్లి రాధాకృష్ణమూర్తి, డాక్టర్ లక్కినేని రఘు, బీరవెల్లి శ్రీనివాసరావు, బీ రవల్లిమాధవ్, మేము సాగర్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్, ఏనుగు సత్యంబాబు, లక్కినేని కృష్ణ, బొల్లం రామారావు, సంతాన వేణుగోపాల్ స్వామి ఆలయ చైర్మన్ దార రంగ, జిల్లా మైనారిటీ సెల్ నాయకులు షేక్ బాజీ భాయ్,ఆళ్లకుంట నరసింహారావు, బొల్లం శంకర్,, మర్సకట్ల బాల శౌరి, మట్టా రామకృష్ణ, పరిమి భరత్, బొల్లం ఉపేందర్, పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**సంతు సేవాలాల్ , మారెమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన**

కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో లంబాడాగిరిజన ప్రజల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ నూతన ఆలయ నిర్మాణానికి , మారెమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమై దయానంద్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవితో పాటుపలువురు గిరిజన మహిళలు గ్రామ ప్రజలతో కలిసి సాంప్రదాయపద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై దయానంద్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా దేవి లకు గిరిజన ప్రజల ఆచారం ప్రకారం తలపాక అలంకరించి , శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుగులోతు లక్ష్మీ ,సూక్య దంపతులు, గిరిజన ప్రముఖులు గుగులోత్ప్రసాద్, భూక్య కృష్ణ, భూక్య మోతిలాల్, బానోత్ రాంప్రసాద్, బానోత్ ధర్మ, భూక్య శివకుమార్, డి దసరత్ నాయక్ ,భానోత్ చందులాల్, బానోతు లాల్ సింగ్, కళ్యాణపు సైదులు, కనమత రెడ్డి ప్రభాకర్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కులం పేరుతో దూషించిన పంచాయతీ కార్యదర్శి నరసింహారెడ్డిని సస్పెండ్ చేయాలి..
### సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ డిమాండ్

**కనగల్లు. ఫిబ్రవరి 23 (జనంసాక్షి)**

రేగట్టే గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న జిల్లా విజయ్ ని ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి సుంకిరెడ్డి నరసింహారెడ్డి కులం పేరు పెట్టి, అసభ్య పదజాలంతో దుర్భాషలాడి అవమాన పరిచాడని అతని వెంటనే విధుల నుంచి తొలగించి సస్పెండ్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి చిన్నపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం కనగల్ చౌరస్తాలో మల్టీపర్పస్ వర్కర్స్ లు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నరసింహారెడ్డి తన ఉద్యోగ వీధి నిర్వహణలో ఎక్కడ పనిచేసిన అతని పై ఎన్నో అవినీతి ఫిర్యాదులు ఉన్నాయని, ఇదేమని ప్రశ్నించిన వ్యక్తులపై దాడులు కూడా చేయించిన దాఖలాలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం రేగట్ట గ్రామ పంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ అవినీతికి పాల్పడుతున్నారని అతను చేసే అవినీతి కిజిల్లా విజయ్ సహక రించనందుకే అతనిపై కక్ష కట్టి కులం తో తిట్టడం, మానసికం గా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే నరసింహారెడ్డి పై ఎస్సీ, ఎస్టి, అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా విజయ్, కొంగల నరసింహ, వివిధ గ్రామ పంచాయతీల మల్టీపర్పస్ వర్కర్ల బాధ్యులు ఇరిగి ఎల్లేశం, కట్ట శ్రీనివాస్ రెడ్డి, కే పాండు, శంకర్, నాగేశ్వరి, పారిజాత, కిరణ్, బిక్షం, సాగర్, రాములు, లింగయ్య, సైదులు, యాదగిరి, శంకరయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ టాలెంట్ టెస్ట్ కు అనూహ్య స్పందన



**సూర్యాపేట ప్రతినిధి . (జనంసాక్షి):** జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రం లోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం జనవిజ్ఞాన వేదిక, సూర్యాపేట సైన్స్ ఫోరం, ఇండియన్ మెడికల్ అసోసియేన్ వారు సంయుక్తంగా నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్ కు అనూహ్య స్పందన లభించింది.ఈ సంద ర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ పాఠశాలల లోని ఆరు నుండి పదవ తరగతులకు చెందిన 562 మంది విద్యార్థులు ఈ టెస్ట్కు హాజరైనట్లు తెలిపారు.వి ద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఇటువంటి టాలెంట్ టెస్టులు ఉపయో గపడతాయని, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడానికి సహకరించిన ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.హైదరాబాద్ నుండి విచ్చేసిన ఎగ్జిబిషన్ సొసైటీ మెంబర్ తాటి చంద్రశేఖర్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ బాబు నిర్వహించిన సైన్స్ షో విద్యార్థు లను విశేషంగా ఆకర్షించింది.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జీవ పరిణామ సిద్ధాంతం అవశ్యకతను జెవివి రాష్ట్ర బాధ్యులు పివి దుర్గాప్రసాద్ వివరించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర బాధ్యులు షేక్ జాఫర్, సీనియర్ నాయకులు వల్లపట్ల దయానంద్, తల్లాడ రామచంద్రయ్య, మారం నారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దేవరశెట్టి నాగరాజు, సునీత, అంకెల మామయ్య చంద్రయ్య, సురేష్ కుమార్, కృష్ణయ్య, క్రాంతి కుమార్ మురళీకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు గ్రామపంచాయతీకి కట్టే పన్నులు భద్రమేనా....

- ఆదివారం పూట గ్రామ పంచాయతీ వర్కర్ల వసూళ్లు..
- డబల్ రషీదుల పుస్తకాలతో అక్రమాలకు చోటు
- ఆర్థిక లావాదేవీలలో అవినీతి జరిగే ఆస్కారం
- ఇటీవలే 12 మంది పంచాయతీ కార్యదర్శులకు నోటీసులు

**మర్రిగూడ, ఫిబ్రవరి 23,( జనంసాక్షి)**

ప్రజలు ప్రభుత్వానికి కట్టే పన్ను భద్రమేనా,మర్రిగూడ మండలంలోని వట్టిపల్లి గ్రామ పంచాయితీలో ఆదివారం నాడు గ్రామ పంచాయతీ వర్కర్లు పన్ను వసూలు బుక్కులతో ఇంటింటికి పన్ను కట్టాలని తిరగడం సర్వత్ర చర్చనీయా అంశమైంది, ఇటీవలే నల్గొండ జిల్లాలో జిల్లా కలెక్టర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. 12 మంది పంచాయతీ కార్యదర్శులకు నోటీసులు జారీ చేశారు. జనరల్ ఫండ్ ఆగం చేశారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా లో పలువురు పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను కొంతమంది పంచాయతీ కార్యదర్శులు డబల్ రషీదుల పుస్తకాలతో అక్రమాలకు పాల్పడినట్లు జిల్లా కలెక్టర్ విచారణలో తేలినట్లు తెలిసింది. పన్ను రషీద్ బుక్ స్థానంలో పంచాయతీ వర్కర్ చేతివాటం చూపిస్తే మరోక నకిలీ బుక్ లోని రషీదులు గ్రామ ప్రజలకు ఇస్తే పరిస్థితి ఏమిటని,ఆ రషీదుల బుక్ లు నిజమైనవేనా అనే సందిగ్ధంలో ప్రజలు పడ్డారు. ఆదివారం సెలవుదినం కావడంతో గ్రామ పంచాయతీ సిబ్బంది పన్ను వసూలు చేసి ఎవరికి ఇస్తారని, ఎక్కడ జమ చేస్తారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ రికార్డులు వర్కర్స్ కి ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని గ్రామ ప్రజలు ప్రశ్నించారు. గ్రామ కార్యదర్శి ఇంటి పన్ను వసూలు చేస్తే బాగుంటుందని లేకపోతే ప్రజలే కార్యాలానికి వచ్చి పన్నులు చెల్లిస్తారని వారు అన్నారు,

### ప్రగతి విద్యాలయం పూర్వపు విద్యార్థుల
## ఆత్మీయ సమ్మేళనం

- గత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న పూర్వపు విద్యార్థులు
- ఈ పాఠశాలలో చదివి ఉన్నత స్థితికి చేరుకున్న విద్యార్థులు

**పి.ఏ.పల్లి,ఫిబ్రవరి 23 (జనంసాక్షి)**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని స్థానిక సాగర్ రోడ్డులోని మినీ ఫంక్షన్ హాల్ లో పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల 2005-06 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థిని,విద్యార్థులు ఆదివారం రోజు తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయుల తో కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్డేపల్లి చంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యను అభ్యసించిన తర్వాత ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే వారికి విద్య బోధించిన ఉపాధ్యాయులకు నిజమైన సంతోషం దక్కుతుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తంగెళ్ల వెంకట్ రెడ్డి,విద్యార్థులు కట్టెబోయిన ఆంజనేయులు,మెందికార్ సందీప్, వడ్లపల్లి శేఖర్ రెడ్డి,గణపురం నరేందర్,గొర్ల రాంబాబు, శంకర్ నాయక్,మునావత్ మోహన్,నడ్డి సైదులు,పిల్లి కోటీశ్వరి,ఘనపురం గిరి,లక్ష్మీ,స్రవంతి,కిరణ్ బేడీ,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభా పరీక్షలు పిల్లల జీవితానికి తొలిమెట్టు

## భద్రాచలం ఐటిడిఎ పిఓ రాహుల్





పాల్వంచ, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :
పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీసి భవిష్యత్తులో కాంపిటేటివ్ పరీక్షలు రాయడానికి ప్రతిభా ప్రోత్సాహ పరీక్షలు గిరిజన పిల్లల జీవితానికి తొలిమెట్టు అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. ఆదివారం పాల్వంచలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న ప్రతిభా ప్రోత్సాహ పరీక్ష కేంద్రాన్ని ఆయన సందర్శించారు. పిల్లలు పరీక్షలు రాస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు కొన్ని సూచనలు చేస్తూ ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి అయిన తర్వాత పై చదువులు చదవడానికి మీరు ఎన్నో రకాల కాంపిటేటివ్ ఎగ్జామ్స్ రాయవలసి ఉంటుందని ఆ పరీక్షలు సులభంగా రాయడానికి ఈ ప్రతిభా ప్రోత్సాహ పరీక్షలు ఎంతో దోహదపడతాయని అన్నారు. సంబంధిత ఉపాధ్యాయులు, స్పెషలాఫీసర్లు పిల్లలు వారె సొంతంగా వారి మేధాశక్తిని పదును పెట్టి పరీక్షలు రాసేలా చూడాలని, ఎవరు వారికి సహకారం అందించవద్దని అన్నారు. గ్రూప్ పరీక్షలు ఎంత పగటి బందీగా నిర్వహిస్తామో ఆ విధంగా ప్రతిభ ప్రోత్సాహ పరీక్షలు నిర్వహించాలని స్క్వాడ్ మరియు స్పెషలాఫీసర్ ఏ టి డి ఓ అశోక్ కు ఆదేశించారు. ఈ పరీక్షలు రాయడం వలన విద్యార్థిని విద్యార్థులకు జేఈ, నీట్ ,ఎంసెట్ ఇతర కాంపిటేటివ్ ఎంట్రెన్స్ రాయడానికి ఎంతో ఉపకరిస్తాయని, భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని మీ యొక్క తెలివితేటలను రంగరించుకొని ఈ పరీక్షలు బాగా రాసి మంచి మెరిట్ తెచ్చుకోవాలని, మెరిట్ తెచ్చుకున్న విద్యార్థినీ విద్యార్థులకు పై చదువులకు తప్పనిసరిగా ఐటిడిఏ ద్వారా సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం పిల్లల స్టడీ అవర్స్ క్లాసును పరిశీలించి పిల్లలు వెనుకబడ్డ సబ్జెక్టులలో ఎవరు ఉన్నారో వారిని గుర్తించి వారు బాగా చదివేలా సంబంధిత సబ్జెక్టు టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారు చదివే విధివిధానాలను హెచ్ఎం పరిశీలించి సబ్జెక్ట్ టీచర్లు స్టడీ అవర్స్ సక్రమంగా జరిగేలా సూచనలు సలహాలు ఇచ్చి పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చేలా చూడాలని అన్నారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న ఇంజనీరింగ్ మైనర్ రిపేర్ పనులను పరిశీలించి టాయిలెట్, బాత్రూములు మరియు మైనర్ రిపేర్లు పనులు నాణ్యతగా ఉండేలా చేయించుకోవాలని హెచ్ఎంకు సూచించారు. ప్రతిభ ప్రోత్సాహ పరీక్షలకు 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు గాను 48 మంది హాజరయ్యారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బద్రు, సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మెండె శ్రీనివాస్ మృతి బాధాకరం

### ఎంఎ సిరాజ్ ఖాన్

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 23 ( జనంసాక్షి ) :
కొండమల్లేపల్లి మండలంలోని పెండ్లిపాకల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెండ్లిపాకల ప్రాజెక్టు డైరెక్టర్ మెండె శ్రీనివాస్ యాదవ్ ఆకస్మిక మృతి దిగ్భ్రాంతికరమని పార్లమెంట్ కోర్డినేటర్ ఎం ఎ సిరాజ్ ఖాన్ అన్నారు. ఆదివారం స్వర్గీయ మెండె శ్రీనివాస్ యాదవ్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ మెండె శ్రీనివాస్ యాదవ్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారివెంట మాజి ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, చెన్నంనేని పల్లి మాజీ సర్పంచ్ మైనంపాటి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అతివేగంతో ఎదురుగా వస్తున్న లారిని ఢీ కొట్టిన మరో లారి

**చిలుకూరు,ఫిబ్రవరి 23(జనం సాక్షి) :**



చిలుకూరు మండలం సీతారామపురం బస్టాండ్ దగ్గర అతి వేగంగా వచ్చిన లారీ ఇంకో లారీని ఢీకొట్టడంతో ఇరువురు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. ఏ .ఎస్.ఐ వెంకటేశ్వర్లు, తెలిపిన వివరాల ప్రకారం కోదాడ నుండి హుజూర్నగర్ వెళుతున్న ఏపి.39.టిడి.2899 గల లారి అతి వేగంగా వచ్చి, హుజూర్నగర్ నుండి కోదాడ వెళు తున్న లారీని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.
ఈ ప్రమాదంలో రెండు లారిల డ్రైవర్లు తాటి నారాయణ, (63) సం, చోదా వెంకన్న,(45) సం, స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఏ.ఎస్.ఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని వారికి ఎలాంటి ప్రాణాపాయ పరిస్థితి లేదని తెలిపారు.



పి.ఏ.పల్లి మండలం యల్లాపురం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పి.ఏ.పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తేర మణిపాల్ రెడ్డి పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్,ఏ కే బి ఆర్ మత్స్యకార సొసైటీ సంఘం మాజీ చైర్మన్ మద్దిమడుగు సదానందం,హైటెక్ రాజు,ధర్మపురం శ్రీనివాస్,ఈదయ్య, మద్దిమడుగు జీవయ్య తదితరులు పాల్గొన్నారు.

పి.ఏ.పల్లి@జనంసాక్షి

## రోడ్డు ప్రమాదంలో అశోక్ మృతికి కారకులెవరు...?

### స్నేహితుల, పోలీసుల, లారీ యజమానుల, మద్యం వ్యాపారుల





**టేకులపల్లి, ఫిబ్రవరి 23(జనంసాక్షి):**
ఈనెల 19న (బుధవారం)రాత్రి సుమారు11 గంటల సమయంలో ఆగి ఉన్న లారీని మోటార్ సైకిల్ పై ఇంటికి వస్తున్న అజ్మీర అశోక్ ఢీ కొట్టి మృతి చెందిన సంఘటన విధితమే. అసలు ఆ రోడ్డు ప్రమాదానికి కారకులు ఎవరు..? ఆగి ఉన్న లారీని ఢీ కొట్టి మృతి చెందిన అశోకు ఒక్కడిదే కాదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అక్కడ లారీలను నిలుపుదల చేసి ఉండకపోతే ప్రమాదం జరిగి ఉండేది కాదు కదా.. నిత్యం రద్దీగా తిరిగే హైవే రోడ్డు ప్రక్కన బొగ్గు రవాణా చేసే లారీ యజమానుల ఆఫీస్ ఏర్పాటు చేసి రోడ్డుకు ఇరువైపులా బారులుగా లారీలను ఆపడం ప్రమాదానికి కారణం కాదా..? లారీలు నిలపడం వలన ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఇటీవల పలుమార్లు, పలు పత్రికలలో వార్తా కథనాలు ప్రచురితమైన, ట్రాఫిక్ నిబంధనలు పట్టించుకోని పోలీసులు కారణం కాదా..? మద్యం అమ్మకాలు విచ్చలివిడిగా అర్ధరాత్రి వరకు కూడా అమ్మకాలు జరుపుతూ ఉండడం, ప్రతి గ్రామంలో ప్రతి వీధిలో బెల్టు షాపుల నిర్వహణలు జరపడం లాంటివి ప్రమాదాలకు కారణం కాదా..? జాతీయ రహదారిలో రెండు పెట్రోల్ బంకుల మధ్యలో, అక్కడే సేవాలాల్ గుడి, మరి ఇంకా టైర్ పంచర్లు, గాలిపెట్టే షాపులతో వాహన రద్దీలు ఎక్కువగా ఉండే ప్రదేశంలో కోయగూడెం ఓసి నుండి బొగ్గు రవాణా చేసే లారీ యూనియన్ ల కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ఈ ప్రమాదాలకు నిదర్శనం. బొగ్గు రవాణా కోసం తిరిగే వందలాది లారీలు సింగరేణి స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉండగా, జాతీయ రహదారికి ఇరుపక్కల నిలబడమేంటని, రోడ్డు ప్రక్కన ట్రాఫిక్ ఇబ్బందులు చేస్తున్న ఆటోలు, మోటార్ సైకిల్ పై పెనాల్టీలు వేస్తున్న పోలీసులు, లారీల పట్ల ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఎన్నో సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు జరిగిన పట్టించుకోక పోవడం విశేషం. ఇంట్లో రొట్టె ( భోజనం)తింటుండగా అశోకు స్నేహితులు బయటకు వెళ్దామని పదేపదే ఫోన్లు చేయడంతో స్నేహితుల కోసం తినే కంచాన్ని పక్కకు నెట్టి వెళ్తుంటే భార్య, తల్లి వారించిన పట్టించుకోకుండా వెళ్ళాడు. అశోక్ స్నేహితులందరి తో కలిసి బైకులపై వెళ్లి వచ్చే క్రమంలో ఈ ప్రమాదం జరిగింది.
ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. కొన ఊపిరితో ఉన్న అశోకుని బ్రతికించుకోవాలనే తాపత్రయంతో స్నేహితులు సిపిఆర్ చేశారు. సిపిఆర్ వారు చేసిన వీడియోలను పరిశీలిస్తే చాలా దారుణంగా ఉంది. రక్తస్రావం జరిగే తలకు గుడ్డతో గట్టిగా రక్తస్రావం జరగకుండా కట్టి వెంటనే ఆసుపత్రికి తరలించి ఉంటే కొంత అవకాశం ఉంది. కానీ మద్యం మత్తులో ఉన్న ఆ స్నేహితులందరూ సి పి ఆర్ తో దబిడి దిబిడి బాధడంతో మరింతగా రక్తస్రావం జరిగింది. అన్నం తినే అశోక్ ని హుటాహుటిన సరదాగా బయటకు తీసుకువెళ్లిన స్నేహితులది కారణమందా మా..? ఒక్క అశోకు రోడ్డు ప్రమాదపు మృతితో పోలీసులు కళ్ళు తెరిచి మరుసటి రోజు నుండి లారీలను నిలువరించకుండా చేశారు. అశోక్ మృతికి ఎవరు కారణమైతేనేమిటి, ఆ కుటుంబానికి తీవ్ర అన్యాయం జరిగింది. తల్లిదండ్రులకు ఒక గాను ఒక కొడుకు కావడమే కాకుండా. అతనికి భార్య, ఇద్దరు చిన్న చిన్న కుమారులు. ఇంత చిన్న వయసులో అశోక మృతి చెందడం పట్ల ఆ కుటుంబంలో జరిగిన అన్యాయానికి అశోక మృతదేహాన్ని సందర్శించడానికి వచ్చిన ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టారు. తండ్రి చనిపోయాడు అంటే ఏమిటో తెలియని ఆ ఇద్దరు చిన్నారులు ఆటలాడుకోవడం పలువురిని కంటతడి పెట్టించింది. ఈ తప్పులకు కారకులు ఎవరైనా... ఇకనైనా అశోక్ కుటుంబానికి జరిగిన అన్యాయం మరి ఏ కుటుంబానికి జరగకుండా పోలీసులు కావచ్చు, లారీ యజమానులు కావచ్చు, స్నేహితులు కావచ్చు, అక్రమ మద్యం వ్యాపారులు కావచ్చు, నిర్లక్ష్యాన్ని వదిలేసి, అశోకు రోడ్డు ప్రమాదపు దుర్మరణం కనువిప్పు కావాలని, ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా అధికారులు దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.